పేదలందరికీ ప్రభుత్వ పథకాలు

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

దోమ, ఆగస్టు 30: కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల పెండ్లిళ్లకు భరోసాను కల్పిస్తున్నాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి అన్నారు. దోమ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రత్యేక అధికారి హన్మంత్‌రావుతో కలిసి ఎమ్మెల్యే 35 మంది లబ్ధిదారులకుగాను రూ. 3504060/ విలువగల కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాల పథకాలు అందే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. రుణమాఫీ విషయంలో సాంకేతిక కారణాల వల్ల ఇబ్బందులు కలిగిన మాట వాస్తవమేనన్నారు. అందుకు గాను రేషన్ కార్డులు లేని రైతులకు లబ్ధి చేకూరాలనే ఉద్దేశంతో వ్యవసాయ అధికారులతో ఫ్యామిలీ గ్రూపింగ్ సర్వేను ప్రారంభించిందన్నారు. రెండు లక్షల పైన రుణాలు ఉన్న రైతులకు ప్రభుత్వం ఒక డేట్‌ను ఇస్తుందని దానికి అనుగుణంగా ఆ రైతులు తాము చెల్లించ వలసిన డబ్బులను ఖాతాల్లో జమచేస్తే వారికి రుణ మాఫీ అవుతుందని పేర్కొన్నారు. అమ్మా ఆదర్శ పాఠశాలల పనులను మహిళల భాగస్వామ్యంతో త్వరలో ప్రారంభిస్తామన్నారు. మహిళా సంఘాలలో రుణం తీసుకున్న సభ్యులు దురదృష్టవశాత్తు మరణిస్తే వారు పొందిన రుణం మొత్తం ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. దోమ మండల కేంద్రంలో కోతుల బెడద కారణంగా రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని తరలించేందుకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు స్థానిక రైతులు వినతి పత్రం అందజేశారు. అలాగే ఎన్ ఆర్ఈజీఎస్‌లో ఎఫ్ఏలుగా విధులు నిర్వహిస్తున్న (క్షేత్రసహాయకులకు) ఉద్యోగ భద్రత కల్పించి హెచ్ఆర్ పాలసీని వర్తింప జేసేవిధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి విజయ్‌కుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు యాదవరెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, యాదయ్యగౌడ్, యువనాయకులు రమేశ్‌గౌడ్, రాములు, ఆశన్న గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీవో మహేశ్‌బాబు, తహసీల్దార్ పురుషోత్తం, డీటీ నర్సింహులు, ఆయా శాఖల అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌ను కలిసిన మండల నాయకులు, రాంపూర్ గ్రామస్తులు

గ్రామ పంచాయతీ ఏర్పాటుతో హర్షం

మర్పల్లి/ వికారాబాద్ అగస్టు 30: మర్పల్లి మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న రాంపూర్ నూతన గ్రామ పంచాయతీ ఏర్పాటు కావడంతో ఆ ఊరు గ్రామస్తులు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్‌ను వికారాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో తమ గ్రామంతో పాటు పెద్దాపూర్ గ్రామ పంచాయతీకి అనుబంధంగా ఉన్న కుడుగుంట గ్రామంతో పాటు నియోజక వర్గంలోని పలుగ్రామాలను, గ్రామ పంచా యతీలు చేయాలని అప్పటి అసెంబ్లీ సమావేశాల్లో ఆనంద్ ప్రస్తావించారని గుర్తుచేశారు. కాంగ్రెస్ నాయకులు తమ ప్రభుత్వం గ్రామ పంచాయతీలను చేసిందని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు, మాజీ ఎమ్మెల్యే ఆనంద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు మధుకర్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, రమేశ్, రాజు, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు..

హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు



పరిగి, ఆగస్టు 30 : పరిగి మండలం రాఘవాపూర్ గ్రామంలో శుక్రవారం హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పూజలు నిర్వహించారు. ఆధ్యాత్మిక చింతనతో మానసిక ఆనందం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎ.సురేందర్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నల్క జగన్, పీఏసీఎస్ డైరెక్టర్ హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డైట్ అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలి

కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న అంబేద్కర్ ప్రజా సంఘం సభ్యులు

వికారాబాద్, ఆగస్టు 30 : వికారాబాద్ లోని డైట్ కళాశాలలో ఆగస్టు 28న నిర్వహించిన అతిథి అధ్యాపకుల ఎంపికను రద్దు చేయాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేద్కర్ ప్రజా సంఘం ఆధ్వర్యంలో అతిథి అధ్యాపక ఎంపికలో అవకతవకలు జరిగాయని కలెక్టర్‌కు, జిల్లా విద్యాధికారి కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్‌లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన డెమో ఆధారంగా ఈ ఎంపిక చేస్తున్నట్లు తెలిపిన డైట్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రతిభను గుర్తించకుండా పక్షపాత వైఖరి అవలంబించారన్నారు. ప్రతిభగల అభ్యర్థులకు అన్యాయం చేస్తూ న్యాయ నిర్ణేతలు వారి బంధువులకు ఇప్పించుకున్నారని ఆరో పించారు. దీని ద్వారా ఉపాధ్యాయ శిక్షణ అభ్యర్థులకు సరైన బోధన జరగదని అన్నారు. ఎంపికను వెంటనే రద్దుచేసి తిరిగి ఎంపిక ప్రక్రియ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు సురేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, తాండూరు డివిజన్ కార్యదర్శి వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

పరిగి, ఆగస్టు 30: భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ సూచించారు. గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి పరిగి పట్టణలలోని శాంతినగర్‌లో ప్రహరీగోడ మురికికాలువలో పడిపోయింది. దీంతో వర్షపు నీరు వెళ్లకుండా అడ్డంకి ఏర్పడడంతో శుక్రవారం ఉదయం జేసీబీ సహాయంతో కాలువలోని గోడ శిథిలాలను మున్సిపల్ చైర్మన్ అశోక్ తీయించారు. భారీ వర్షాల సమయంలో అప్రమత్తత అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, కాలనీవాసులు క్రిష్ణ, దోమ శ్రీశైలం, బ్యాగరి రాములు, వెంకటయ్య పాల్గొన్నారు.

కొత్త పంచాయతీ కార్యదర్శి మాకు వద్దు

డీపీవోకు గోరిగడ్డతండా గ్రామస్తుల మొర

కులకచర్ల, ఆగస్టు 30: మండల పరిధిలోని గోరిగడ్డతండా గ్రామ పంచాయతీకి నూతనంగా కేటాయించిన పంచాయతీ కార్యదర్శి మహ్మద్ ఖ్వుమరుద్దీన్ తమ గ్రామానికి వద్దని గోరిగడ్డతండా గ్రామానికి చెందిన యువకులు శుక్రవారం వికారాబాద్ డీపీవోకు వినతిపత్రం సమర్పించారు. పంచాయతీ కార్యదర్శి సక్రమంగా గ్రామానికి రావడం లేదని, గ్రామంలో పనులను పట్టించుకోవడం లేదని, తమ గ్రామంలో వివిధ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సక్రమంగా రాని పంచాయతీ కార్యదర్శి తమ గ్రామానికి వద్దని వేరేవారిని తమ గ్రామానికి వేయాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి తమ గ్రామానికి రావాలని తాము ఫోన్ చేస్తే మీరు ఎవరు నాకు ఫోన్ చేయడం నాఇష్టం వచ్చినప్పుడు వస్తాను అని బెదిరిస్తున్నాడని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి తమ గ్రామానికి సక్రమంగా రాక పోవడం వలన గ్రామంలో పారిశుధ్యం పనులు సక్రమంగా జరుగక దోమలు ప్రబలి ఇబ్బందులు పడుతున్నామన్నారు. వృద్ధులు పింఛన్‌ల కోసం పంచాయతీ కార్యదర్శి కోసం ఎదురు చేస్తున్నారని తెలిపారు. గ్రామంలో విషజ్వరాలు ప్రబలు తున్నాయని ఈ విషయం కూడా ఏన్ఎంకు చెప్పినా పట్టించుకోవడం లేదని తెలిపారు. తమ గ్రామానికి సక్రమంగా రాని పంచాయతీ కార్యదర్శి తమకు వద్దని వేరే వారిని పంచాయతీ కార్యదర్శిగా తమ గ్రామానికి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

డీపీవోకు వినతిపత్రం సమర్పిస్తున్న గోరిగడ్డతండా గ్రామస్తులు

మధ్యాహ్న భోజన బియ్యాన్ని నేరుగా పాఠశాలలకు చేరవేయాలి



బొంరాస్‌పేట, ఆగస్టు 30: మండలంలోని అన్ని పాఠశాలలకు మధ్యాహ్న భోజన పథకం అమలుకు సంబంధించిన బియ్యాన్ని నేరుగా పాఠశాలలకు చేరవేయాలని పలువురు ఉపాధ్యాయులు ఇన్‌చార్జ్ నోడల్ అధికారి రవీందర్‌గౌడ్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలలో బియ్యాన్ని అన్‌లోడ్ చేస్తే పాఠశాలల హెచ్ఎంలు వచ్చి అక్కడి నుంచి తీసుకెళ్తున్నారని, వీటి రవాణా చార్జీలు ఎవరు భరించాలని వారు ప్రశ్నించారు. మం డలంలోని కొన్ని పాఠశాలలకు నేరుగా బియ్యం సరఫరా చేస్తుండగా టేకుల గడ్డతండా, వడిచెర్ల, దీప్లానాయక్‌తండా, కాకర్లగండితండా, మహాంతిపూర్, సూర్యానాయక్‌తండా, కొత్తూరు తదితర చాలా పాఠశాలలకు బియ్యం సరఫరా చేయడం లేదని హెచ్ఎంలు వివరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో యూటీఎఫ్ నాయకులు గౌరారం గోపాల్, వెంకటేశ్, సేవ్యానాయక్, జ్యోతి తదితరులు ఉన్నారు.

చేసిన పనులకు బిల్లులు ఇచ్చేది ఎప్పుడు?

బంట్వారం, ఆగస్టు 30 : గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం తాము చేసిన పనులకు బిల్లులు ఎప్పుడు ఇస్తారని మాజీ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నర్సింహు లు ప్రశ్నించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక్కో సర్పంచ్‌కు సుమారు రూ 20 లక్షల నుంచి 30 లక్షల వరకు బిల్లులు రావాల్సి ఉన్నదన్నారు. ఇవే కాక కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సైతం ఎన్ఆర్ఈజీఎస్ పనులు రూ 10లక్షల నుంచి రూ 20లక్షల సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు చేశారన్నారు. పనులు చేసి నెలలు గడుస్తున్నా ఇప్పటికి చిల్లి గవ్వ ఇవ్వక పోవడం ఈ ప్రభుత్వానికి తగ దన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, బిల్లులు పూర్తిగా చెల్లించాలని కోరారు.

వ్యవసాయాధికారుల ఇంటింటి సర్వే



రావులపల్లిలో ఇంటింటి సర్వేలో రైతు వివరాలను సేకరిస్తున్న ఏడీఏ శంకర్‌రాథోడ్

కొడంగల్, ఆగస్టు 30: వ్యవసాయాధికారులు రుణమాఫీ కాని రైతుల ఇంటింటి సర్వే నిర్వహించి కుటుంబ సభ్యుల నిర్ధారణ చేపడుతున్నారు. రావులపల్లి గ్రామంలో ఏడీఏ శంకర్ రాథోడ్ ఆధ్వర్యంలో సిబ్బంది సర్వే నిర్వహించారు. గ్రామంలోని ఇంటింటిని సందర్శించి కుటుంబ సభ్యుల వివరాలను సేకరించి ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు సుమ, పావని, శ్రీపతిరెడ్డి, రాజు రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

మర్పల్లి: రుణమాఫీ కానీ రైతులు, రేషన్ కార్డు లేని రైతుల వివరాలు యాప్‌లో అప్‌లోడ్ చేస్తున్నట్లు ఏవో శ్రీకాంత్ తెలిపారు. శుక్రవారం మండలంలోని పట్లూర్ రైతు వేదికలో రుణ మాఫీ కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ శుక్రవారం 80 మంది సభ్యుల నిర్ధారణ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు ప్రశాంత్, మహేశ్ రైతులు పాల్గొన్నారు.

కులకచర్ల: అర్హులై ఉండి వివిధ కారణాల వలన రుణమాఫీ కాని రైతుల వివరాలను రెవెన్యూ గ్రామాల వారీగా దరఖాస్తులు స్వీకరించి పరిశీలిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి వీరస్వామి, ఏఈవో నిఖిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పుట్టపహాడ్ రెవెన్యూ గ్రామంలో రుణమాఫీ కాని వారి దగ్గర నుంచి దరఖాస్తులు స్వీకరించి పరిశీలించారు.

హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా రమేశ్‌కుమార్

పరిగి, ఆగస్టు 30 : పరిగి పట్టణంలోని టీటీడీ కల్యాణమండపంలో జరిగిన సమావేశంలో పట్టణ హిందూ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. హిందూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా సోమ రమేశ్‌కుమార్, ప్రధానకార్యదర్శిగా ముకుంద నాగేశ్వర్, కోశాధికారిగా మీదిగడ్డ శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ సర్పంచ్ సిద్దాంతి పార్థసారథి, గ్రామ పెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురేందర్, వివిధ పార్టీల నాయకులు ప్రవీణ్ కుమార్‌రెడ్డి, ఎర్రగడ్డపల్లి క్రిష్ణ, హన్మంతు, కౌన్సిలర్లు వారాల రవీంద్ర, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎఫ్ఎల్ ఎన్ పాఠ్య పుస్తకాలు పంపిణీ

పరిగి, ఆగస్టు 30: విద్యార్థులు ఎఫ్ఎల్ఎన్ పాఠ్య పుస్తకాలు సద్వినియోగం చేసుకోవాలని పరిగి మండలంలోని నజీరాబాద్ మండల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గౌరీ సూచించారు. శుక్రవారం పాఠశాలలో శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎఫ్ఎల్ఎన్ పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఫౌండేషన్‌కు చెందిన కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలను నిలిపి వేయాలి

బంట్వారం, అగస్టు 30 : తమ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉన్నదని అయినా ఉపాధ్యాయులను బదిలీ చేయడంతో విద్యా బోధన కుంటుపడుతున్నదని, ఇక్కడికి ఉపాధ్యాయులు వచ్చాకే, బదిలీలను చేపట్టాలని కోరుతూ రొంపల్లి గ్రామస్తులు, మాజీ ఎంపీటీసీ శ్రీకాంత్ రెడ్డి, డీఈవో కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందజేశారు. రొంపల్లి ప్రభుత్వ పాఠశాలలో 1 నుంచి 7 తరగతుల వరకు ఉన్నా యని, ఉపాధ్యాయులు ఒక ఎస్ఏ, నలుగురు ఎస్‌జీటీలు ఉండగా, ఎస్ఏ టీచర్ బదిలీ ఆయ్యారన్నారు. ఉన్న నలుగురు ఎస్‌జీటీలలో మరో ఇద్దరిని బదిలీచేయడంతో వారు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నారని, అయితే వీరు బదిలీపై వెళితే ఇక్కడ విద్యా బోధన కుంటుపడుతుందన్నారు. వీరి స్థానంలో ఉపాధ్యాయులు వచ్చాకే బదిలీల ప్రక్రియ చేపట్టాలని విన్నవించారు. కార్యక్రమంలో గ్రామ స్తులు రమేశ్, భాజా పాషా, పరుశురాం పాల్గొన్నారు

పౌరుల రక్షణ కోసమే చట్టాలు..

బషీరాబాద్, ఆగస్టు 30 : సమాజంలో పౌరులందరూ తమ హక్కులను పొందాలని బషీరాబాద్ తహసీల్దార్ వెంకటేశ్ అన్నారు. మండల పరిధిలోని జీవన్గి గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవ (సివిల్ రైట్స్ డే) సందర్భంగా అవగాహన సదస్సును నిర్వహించారు. ప్రతి పౌరుడు తమ హక్కులను వినియోగించుకోవడంతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజలు తమ హక్కులను కాపాడుకోవాలని తెలిపారు. ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది



బొంరాస్‌పేట, ఆగస్టు 30 : సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని తల్లిదండ్రుల తరువాత గురుస్థానం ఎంతో గొప్పదని ఎంఈవో రాంరెడ్డి అన్నారు. దుద్యాల మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎంగా పనిచేసి శుక్రవారం పదవీ విరమణ చేసిన అజ్రా నస్రీన్‌ను ఎంఈవో, ఉన్నత పాఠశాల జీహెచ్ఎం విజయరామారావు, ఉపాధ్యాయులు అబ్దుల్ హక్, ఖాజా, గ్రామస్తులు శాలువాలు, పూల మాలలతో సన్మానించారు.

పౌర హక్కులకు భంగం కలిగించరాదు

బొంరాస్‌పేట, ఆగస్టు 30 : రాజ్యాంగం కల్పించిన హక్కులు పొందడానికి ప్రతి ఒక్కరికి అర్హత ఉందని పౌర హక్కులకు ఎవరూ భంగం కలిగించరాదని ఎస్సై అబ్దుల్ రవూఫ్ అన్నారు. పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండలంలోని మెట్లకుంటలో ప్రజలకు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దేశ పౌరుడిగా ప్రతి వ్యక్తికి సమాజంలో అనేక బాధ్యతలు ఉంటాయని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై వివరించారు. అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయిం చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సిద్దూ, పోలీసులు పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదు..

పూడూరు,ఆగస్టు 30: దేశంలో ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి యువత బారతీయ జనతా పార్టీలో సభ్యత్వం పొందుతున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సదానందరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం మన్నెగూడలో బారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులు గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లి కేంద్రం ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు.

మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు

బొంరాస్‌పేట, ఆగస్టు 30 : మండలంలోని ఎనికేపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీ సత్యసాయి సేవా సమితి తాండూరు వారి ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. హైదరాబాద్ ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖాన వైద్యుడు ప్రసాద్, ఇతర వైద్య బృందం 137 మంది మహిళలకు ఉచితంగా క్యా న్సర్ పరీక్షలు నిర్వహించారు. క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌సింగ్ ఠాకూర్, కన్వీనర్ వీరేశం, శ్రీనివాస్ యాదవ్, దశరథ్ పాల్గొన్నారు.

మోమిన్‌పేట సీఐగా నవీన్‌కుమార్

వికారాబాద్, ఆగస్టు 30 : మోమిన్ పేట సీఐగా పని చేసిన ఆంజనేయులు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నూతన సీఐగా నవీన్‌కుమార్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈయన ఐజీపీ కార్యాలయం నుంచి బదిలీ పై ఇక్కడకు వచ్చారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం ఎస్పీ నారాయణరెడ్డిని ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజే శారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★ కలింనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326218

KIDNY STONES
★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం॥ అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones, Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580.
NT- 332617

FARM PLOT SALE
★ యాచారం సాగర్ హైవే గజం: 4,999/- ప్రూట్ ప్లాంటేషన్‌తో ఫార్మాసిటీ, RRRకి దగ్గరలో & బాలానగర్ జడ్చర్ల బెంగుళూరు హైవేకి గజం: 3,999/- శ్రీగంధం చెట్లతో ప్లాట్లు కలవు. స్పాట్ రిజి॥ 7780483434.
NT-332574

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

కాంగ్రెస్‌లో 'పెట్రోల్ బంక్' కుమ్ములాటలు..!



సహకార కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- ల్యాండ్ లీజ్ కోసం నేతల మధ్య పోటీ
- సహకార సంఘం ఆధ్వర్యంలో పంపు నిర్మాణం
- ఏడాది కిందట అగ్రిమెంట్ ఇచ్చారని కోటప్ప వెల్లడి
- అధికారులు వైస్ చైర్మన్‌కు అప్పగిస్తున్నారని ఆరోపణ
- న్యాయం చేయకపోతే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరిక

బషీరాబాద్, ఆగస్టు 30 : నవాంద్గి సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న 'పెట్రోల్ బంక్' అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల మధ్య మాటల కుమ్ములాటకు దారితీసింది. పంపు నిర్మాణం కోసం ల్యాండ్ లీజు అగ్రిమెంట్ చేసి ఇప్పుడు వైస్ చైర్మన్‌కు ఎలా కేటాయిస్తారని కాంగ్రెస్ నాయకులతో కోటప్ప సహకార కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళనకు దిగారు. వివరాలు ఇలా ఉన్నాయి సహకార కార్యాలయం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం గత సంవత్సరం అనుమతులు వచ్చాయి. దీంతో చైర్మన్ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో తీర్మానం చేసి కొర్విచేడ్ గ్రామానికి చెందిన కోటప్ప(కాంగ్రెస్) భూమిలో లీజు ఇవ్వడానికి అంగీకరించి 225 గజాల భూమిని 2023లో సీఈవో పేరున లీజు డీడ్ చేసుకున్నారు. భూమి సర్వే చేసి నెలకు రూ. 10వేలు అద్దే చెల్లించేలా 25 సంవత్సరాలు లీజు తీసుకుంటూ అగ్రిమెంట్ రాసుకున్నారు. అయితే సంవత్సరం అయినా ఒక్క రూపాయి కిరాయి కూడా ఇవ్వక పోగా ప్రస్తుతం సంఘం వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ భార్య మాజీ ఎంపీపీ కరుణ పేరున భూమి లీజ్ చేస్తున్నారని కోటప్ప ఆరోపించారు. ఇదే విషయంపై పలు మార్లు చైర్మన్‌ను కలిసి ఆవేదన వ్యక్తం చేసినా పట్టించుకోవడం లేదన్నారు. శుక్రవారం కార్యాలయంలో చైర్మన్, వైస్ చైర్మన్‌లు కార్యాలయంలో ఉన్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వడ్డే ఉల్గప్ప, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్‌రావు, మాజీ ఎంపీటీసీ వడ్డే శీను, ఏఎంసీ డైరెక్టర్ వడ్డే హన్మంతు, గ్రామానికి చెందిన చందర్, అంబణ్ణ, శివ, ఎల్లప్ప, చిన్న ఉల్గప్ప, తదితరులు కార్యాలయం ముందు చైర్మన్, వైస్ చైర్మన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668 : 80966 77962